# కర్ణాటకలో కాంగ్రెస్‌దే విజయం : ఏర్పుల బాబు

**మెదక్ అర్బన్, మే 11, ప్రభాతవార్త:**
కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏర్పుల బాబు ధీమా వ్యక్తం చేశారు. భారతదేశంలో కర్ణాటక నుండే కాంగ్రెస్ గెలుపు ప్రారంభం అవుతుందన్నారు. ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్, రాజ కీయ విశ్లేషకులు, మేధావులు సైతం కాంగ్రెస్ పార్టీదే అధికారమని తెల్చిచెబుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్‌లో జరిగే ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ విజయం సాధించడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కర్ణాటక ఫలితాలపై ఎగ్జిట్ పోల్స్ చూసిన బిజెపి, బీఆర్ఎస్‌లకు వణుకు పుట్టిస్తుందన్నారు. తెలంగాణలో సైతం ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టడం ఖాయమన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో హాత్‌సే హాత్ జోడోతో ప్రజలల్లో వెళ్లిందని, పలు డిక్లరేషన్ల పేరుతో కాంగ్రెస్ అగ్రనే తలతో సభలు, సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ దేశంలో, రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఖాయమన్నారు.



## మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

## వార్త

# పరిశోధనలో ప్రతిభ చూపిన ఖుర్కాన్


పుర్ఖాన్‌ను సన్మానిస్తున్న నాయకులు

**హత్నూర, మే 11, ప్రభాతవార్త:** అమెరికాలోని టెక్సస్ నగరంలో ఈనెల 22 నుంచి జరిగే ఇంటర్నే షనల్ స్పేస్ డెవలప్‌మెంట్ కాన్ఫరెన్స్‌కు సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రానికి చెందిన అబ్దు ల్ వహిద్ కుమారుడు అబ్దుల్ పుర్ఖాన్ ఎంపికయ్యారు. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) స్పేస్ రిసెర్స్ ప్రాజెక్టు కేటరిగిలో ఎల్‌జీఎంపై పరిశోధన చేసినందుకు పుర్ఖాన్ ప్రతిభను గుర్తించి ఎంపిక చేసినట్లు కుటుంబీకులు తెలిపారు. ప్రతిభ చూపిన అబ్దుల్ ఖుర్కాన్‌ను గురువారం హత్నూరలో అతని ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో స్వచ్ఛంద పద్మబాయ్ బాలకృష్ణారావు, సొసైటీ ప్రెసిడెంట్ అజయ్ మారుతిరావు, ప్రైవేట్ జూనియర్ కళాశాలల జిల్లా నాయకులు దుర్గేశ్వర్‌రెడ్డి, స్థానిక నాయకులు నరేందర్, మధుగౌడ్ తదితరులున్నారు.


క్రీడా ప్రాంగణం నమూన చిత్రం

# అటు విద్యా..ఇటు ఆటలు

## ఆధునిక విద్యాలయం..క్రీడా ప్రాంగణం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలో రూ.3 కోట్లతో అధునిక నిర్మాణాలు, క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. బాలికలకు మంచి విద్యా బోధనతో పాటు సదుపాయాల కల్పనపై మంత్రి హరీష్‌రావు దృష్టి సారించారు. ఒక వైపు విద్యా మరో వైపు క్రీడా సదుపాయాలు కల్పిస్తూ అద్భుతమైన నిర్మాణాలు చేపడుతున్నారు. మంత్రి హరీష్‌రావు పర్యవేక్షణలో నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. అహ్లాదకరమైన పార్కు, క్రీడా సౌరభం, విద్యా సౌధం ఉట్టిపేడలా ద్వారంతో పాటు ప్రణాళికబద్ధంగా నిర్మాణం జరుగుతున్నాయి.

### అంతర్జాతీయ ప్రమాణాలతో అథ్లెటిక్ ట్రాక్

బాలికల జూనియర్ కళాశాలతో పాటు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు ఒకే మైదానం ఉండగా ఇప్పుడు హైస్కూల్‌కు అద్భుతమైన క్రీడా ప్రాంగణం ప్రత్యేకంగా ఏర్పాటు కానుంది. జూనియర్ కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐదు వరుసల అథ్లెటిక్ రన్నింగ్ ట్రాక్ సింథటిక్ టర్ఫ్‌తో ఏర్పాటు చేస్తున్నారు. అలాగే వాలీబాల్, ఫుట్ బాల్ ఆటలు ఆడేందుకు వీలుగా రన్నింగ్ ట్రాక్ మధ్యలో గ్రీన్ టర్ఫ్‌తో అద్భుతమైన మైదానాన్ని ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలోనే ఈ పాఠశాల క్రీడా మైదానం మోడల్‌గా నిల్వనుంది. ఇప్పటికే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి కొద్ది రోజుల్లోనే రన్నింగ్ ట్రాక్ అందుబాటులోకి రానుంది. మంత్రి హరీష్‌గరవు ప్రత్యేక చొరవతో సిద్దిపేట బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల రూపురేఖలు మారనున్నాయి. విద్యార్థులకు చదువు, క్రీడలు అందించేలానే లక్ష్యంతో మంత్రి హరీష్‌రావు కృషి చేస్తున్నారు.

# అవగాహనతో ఎంచుకున్న రంగంలో రాణిచాలి

## జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్


జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌ను సన్మానిస్తున్న నాయకులు

**సిద్దిపేట రూరల్, మే 11, ప్రభాతవార్త :**
పదో తరగతి ఫలితాల్లో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలో ద్వితీయ స్థానం సాధించిన సందర్భంగా గురువారం పిఆర్‌టియు జిల్లా శాఖ అధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర్‌శర్మ, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాంలు జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, డీఈవో శ్రీనివాస్‌రెడ్డిలను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు మార్గదర్శకత్వంలో జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో పదో తరగతి ఫలితాల్లో సిద్దిపేట ద్వితీయ స్థానం సాధించడం హర్షనీయమన్నారు. విద్యార్థులు అవగాహనతో ఎంచుకున్న రంగంలో రాణించాలన్నారు. డీఈవో, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు, ఎంఈఓలు, రామస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, ఉదయభాస్కర్‌రెడ్డి, సునీత, రచ్చ జగన్, రామచంద్రారెడ్డి, పవన్‌కుమార్, అరవింద, శ్రీనివాస్‌రెడ్డి, సుబ్రహ్మణ్యేశ్వరెడ్డి, శారద, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

## తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్

**మెదక్ మున్సిపాలిటీ, మే11 ప్రభాతవార్త:**
జూనియర్ పంచాయితీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఎదుట పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితీల్లో పనులు చేయించాలనే ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018లో 9,355 జూనియర్ పంచాయితీ కార్యదర్శుల పోస్టులను మంజూరు చేసి భర్తీ చేసిందన్నారు. మూడు సంవత్సరాల ప్రొబెషనరీ కాలం పూర్తి కాగానే రెగ్యులరైజ్ చేస్తామని నమ్మబలికి మరో సంవత్సరం ప్రొబెషనరీ పీనియడ్‌ను పెంచుతూ జీవో నెంబర్ 26 ద్వారా వారి ఆశల మీద నీళ్లు చల్లి ఉద్యమ బాట ఎంచుకునేందుకు కారణం ప్రభుత్వమే అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గత 14 రోజుల నుండి రోడ్లపై సమ్మె చేస్తుంటే బెదిరింపుల ధోరణిలో భాగంగా చెప్పిన సమయం లోగా విధుల్లో చేరకపోతే ఉద్యోగాల నుండి తీసేస్తామని ఆనడం వారి హక్కులను హరించి వేయడమే అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బెదిరింపు ధోరణిని మానుకొని వెంటనే పంచాయితీ కార్యదర్శులను చర్యలకు ఆహ్వానించి రెగ్యులరైజ్ చేస్తామని పేర్కొంటూ వెంటనే ఉద్యోగాల క్రమబద్ధీకరణ ఉత్తర్వులు విడుదల చేయాలని తపస్ మెదక్ జిల్లా పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్, సురేందర్, మెదక్ డివిజన్ తపస్ కన్వీనర్ మార్గం రాజు, మండల బాధ్యులు మల్లేష్, ప్రభాకర్, నర్సింలు, మహేష్, అనిల్, ఆంజనేయులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్

# పేదలకు అందని బియ్యం

## ఖాళీగా ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్లు
## చోద్యం చూస్తున్న అధికారులు

**పాపన్నపేట, మే 11, ప్రభాతవార్త:** పేద కుంటుంబాలకు అంతోద్యయ, ఆహార భద్రత, అన్నపూర్ణ భద్రత కార్డుల ద్వార సరఫరా చేయాల్సిన బియ్యం ఎంఎల్ఎస్ పాయింట్లకు నేటికి చేరకపోవడంతో ఎంఎల్ఎస్ గిడ్డంగులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సమయానికి బియ్యం అందక పదలు అర్ధాకలితో పస్తులుండాల్సిన దుస్థితి నెలకొంది. పేదల అర్ధాకలితో ఉండకూడదన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వార పేద కుంటుంబాలకు తెల్ల కార్డుదారులైన ప్రతి ఒక్కరికి 35 కిలోల రేషన్ బియ్యం ఉచితంగా ప్రతి నెల 1వ తారీఖు నుంచి 16వ తేదీ లోపు అందించాల్సి ఉంటుంది. అధికారుల నిర్లక్ష్యమో, బియ్యం ఎంఎల్ఎస్ పాయింట్లకు తరలించే ఏ గ్రేడ్ గుత్తేదారుల వైఫల్యమో తెలియదు కాని పేదలకు మాత్రం బియ్యం అందకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లకి వెళితే... మండల కేంద్రమైన పాపన్నపేటలో 5 వందల టన్నుల సామర్థ్యం గల ఎంఎల్ఎస్ గోదాంను నిర్మించినా స్టేజ్ వన్ కాంట్రాక్టర్ గోదాంను ఉపయోగంలోకి తీసుకోకపోవడంతో గోదాం ఖాళీగా దర్శనమిస్తోంది. పాపన్నపేట, టేక్మాల్ మండలాలకు సంబంధించి 74 చౌక దుకాణాలకు అందాల్సిన బియ్యం సరఫరా కాకపోవడంతో ఆయా గ్రామాల్లోని వినియోగదారులు పస్తులు ఉండక తప్పని స్థితి నెలకొంది.


ఖాళీగా ఉన్న కార్యాలయం దృశ్యం,


పాపన్నపేటలో ఎంఎల్ఎస్ గిడ్డంగి

### నిబంధనలు ఇలా.. బియ్యం చేరవేల

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి నెలకు సరిపోయే విధంగా ఎంఎల్ఎస్ పాయింట్‌కు బియ్యంను స్టేజ్ వన్ గుత్తేదారు తరలించాల్సిన ఉండగా సదరు కాంట్రాక్టర్ మాత్రం బియ్యంను తరలించడంతో విఫలమవుతూ వస్తున్నారు. గుత్తేదారు బియ్యం తరలించకపోయినా అధికారులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తూ గుత్తేదారుకు వత్తాసు పలుకుతుండటంతో పేదలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. బియ్యం సరఫరా కోసం స్టేజ్ 2 అధికారి వహనాలతో గోదాం వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోంది. స్టేజ్ వన్ గుత్తేదారు నిర్లక్ష్యనికి తోడు తగినంత బియ్యం నిల్లలు లేకపోవడంతో కేవలం 3 చౌకదారు దుకాణాలకే బియ్యం సరఫరా చేయడం గమనార్హం.

### ముక్కిన బియ్యం

పాపన్నపేటలోని ఎంఎల్ఎస్ గిడ్డంగిలో 220 బస్తాల ముక్కిన బియ్యం నిల్వలు మాత్రమే ఉన్నాయి. 550 క్వింటాళ్ల బియ్యం అందకపోవడంతో 25843 అంత్యోదయ, 2లక్షల 627 ఆహార భద్రత కార్డుల లబ్దిదారులకు బియ్యం అందక అర్ధాకలితో పస్తులుంటున్నారు.

### డిఎస్ఓ వివరణ

ఎంఎల్ఎస్ గోదాంకు బియ్యం సరఫరా కాని విషయాన్ని మెదక్ జిల్లా డిఎస్ఓ శ్రీనివాస్ దృష్టికి తీసుకుపోగా బియ్యం నిల్వలు లేకపోవడంతోనే జిల్లాలో 74 దుకాణాలకే బియ్యం సరఫరా చేస్తున్నట్లు వివరణ ఇచ్చారు. జిల్లాలో 444 రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరాలో అంతరాయం ఏర్పడిందని, త్వరలోనే సమస్యను పరిష్కరించి అందరికి బియ్యం అందేలా చర్యలు తీసుకుంటామని డిఎస్ఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, అందరికి బియ్యం సరఫరా అయ్యేలా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మరోసారి సిద్దిపేట జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక

## ఇదే స్ఫూర్తితో స్వచ్ సర్వేక్షణ్ అవార్డుకు కృషి చేయాలి : మంత్రి హరీష్‌రావు


చెత్తను సేకరించి ట్రాక్టర్‌లో వేస్తున్న మంత్రి హరీష్‌రావు(ఫైల్)

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
అన్నింటా ఆదర్శంగా నిలుస్తున్న సిద్దిపేట మరో సారి జాతీయ స్థాయిలో అవార్డు ఎంపికకు 5 స్టార్ కేటగిరి సాధించింది. స్వచ్ సర్వేక్షన్‌లో భాగంగా గతంలో 4 స్టార్ సాధించిన సిద్దిపేట జిల్లా ప్రస్తుతం 5 స్టార్ కేటగిరి సాధించింది. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 ర్యాంకుల్లో భాగంగా మొదటి త్రైమాసిక ఫలితాల్లో సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. జాతీయ స్థాయిలో 5 జిల్లాలు ఎంపిక కాగా తెలంగాణ నుంచి 3 జిల్లాలో ఉండగా అందులో సిద్దిపేట జిల్లా ఉండడం విశేషం. 499 గ్రామాలు వివిధ కేటగిరీల్లో స్వచ్ఛ పల్లెలుగా గుర్తింపు పొందినాయి. గ్రామంలోని అన్ని కుటుంబాలకు వ్యక్తిగత మరుగుదొడ్డి వినియోగం, పాఠశాలలు, అంగన్‌వాడీలు, పంచాయతీ కార్యాలయాలలో పురుషులకు, స్త్రీలకు ప్రత్యేక మరుగుదొడ్ల వినియోగం, గ్రామంలో చెత్త, చెదారం, మురికినీరు నిల్వ ఉండే ప్రదేశాలు తక్కువగా ఉండడం, ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకపోవడం గ్రామంలో కుటుంబ, కమ్యూనిటీ స్థాయిలో ఘన వ్యర్థల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు గ్రామంలో ఓడిఎఫ్ ప్లస్, ఐఈసీ సందేశాలను ప్రదర్శించేలా వాల్ రైటింగ్, బిల్లు బోర్డులు ఏర్పాటు చేయడం తదిరత అంశాలను చక్కటి నిర్వహణకు 500 మార్కులకు గాను సిద్దిపేట జిల్లా 300 మార్కులతో 5 స్టార్ కేటగిరి సాధించింది.

### అభినందనలు తెలిపిన మంత్రి హరీష్‌రావు

స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 ర్యాంకుల్లో భాగంగా మొదటి త్రైమాసిక ఫలితాల్లో సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలువడంతో మంత్రి హరీష్‌రావు ప్రజాప్రతినిధులను అధికారులను అభినందించారు. సిఎం కెసిఆర్ విజన్‌తో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతితోనే ఇది సాధ్యమైందని మంత్రి తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో పల్లె ప్రగతి కార్యక్రమాలను పకడ్బంధీగా అమలు చేయడం ద్వారానే గ్రామాలు సంపూర్ణ స్వచ్ఛ పంచాయతీలుగా రూపుదిద్దుకుంటున్నాయన్నారు. జిల్లా మూడో కేటగిరి నుంచి 5వ కేటగిరి చేరిందన్నారు. ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధులు, అధికారుల చొర వతోనే త్రైమాసిక ఫలితాల్లో దేశ వ్యాప్తంగా అన్‌లైన్ నమో దైన వివరాల ప్రకారం జిల్లా దేశ వ్యాప్తంగా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గ్రామ పంచాయతీలలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నందుకు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బందికి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు మంత్రి అభినందనలు తెలిపారు.


ఇబ్రహీంపూర్‌లో నిర్మించిన ఇంకుడు గుంత


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

# మత్స్య సంపద ద్వారా లబ్ది పొందడమే ప్రభుత్వ లక్ష్యం : కలెక్టర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
మత్స్యకార వృత్తిపై అధారపడి జీవిస్తున్న కుటుంబాలు మత్స్య సంపద ద్వారా గరిష్టంగాలబ్ది పొందాలనేది ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం మత్స్యకార సభ్యత్వ సంఘాలతో కొత్త సభ్యులను చేర్చుకోవడానికి జిల్లా మత్స్యశాఖ, సిద్దిపేట నియోజకవర్గ జడ్పీటిసిలు, ఎంపిపిలులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో బెస్త, గంగపుత్ర, ముదిరాజ్ కులస్తులల్లో 18 యేండ్లు నిండి 55 యేండ్లలోపు పురుషులు మత్స్యశాఖ సహకార సంఘంలోకి చేరుటకు అర్హులన్నారు. గ్రామాల్లో మత్స్యశాఖ సహకార సంఘాలలో చేరడానికి ఉత్సహం ఉన్న యువకుల పేర్లు అందిస్తే స్కిల్ టెస్టు పెట్టి పాస్ అయితే మిగతా ప్రాసెస్ పూర్తి చేసి ప్రోసిడింగ్ పత్రాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకతతో, న్యాయ పద్ధతిలో అర్హుల పేర్లను తయారు చేసేలా ప్రజాప్రతినిధులు చూసుకోవాలన్నారు. మత్స్యశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి వేగంగా సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ బహిరంగసభను జయప్రదం చేయండి

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, మే11, ప్రభాతవార్త :**
బిజెపి హటావో దేశ్‌కి బచావో నినాదంతో ప్రజలను చైతన్యం చేసేందుకు హుస్నాబాద్‌లో ఈ నెల 15న నిర్వహిస్తున్న బహిరంగసభను విజయవంతం చేయాలని సిపిఐ జాతీయకార్యవర్గసభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం హుస్నాబాద్ అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశాన్ని మతపిచ్చిలో కకావికలం చేస్తూ విద్వేషాలు రెచ్చగొడుతున్నాడని చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. దేశంలో బిజెపి ప్రభత్వం తెలంగాణ రాష్ట్రంలో బిఆరర్ఎస్ ప్రభుత్వాలు ప్రజావ్యతిరేకవిధానలతో అనుసరిస్తున్న విధానాలను విద్యార్థియువత నిలువరించేందుకు కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగభృతిని అందించాలని డిమాండ్ చేశారు. సిపిఐ నిర్వహిస్తున్న పల్లెపల్లెకు సిపిఐతో పాటు బహిరంగభను ప్రజలు కార్మికులు, యువత, విద్యార్థులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పల్లెపల్లెకు కార్యక్రమంలో భాగంగా సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, హుస్నాబాద్ సిపిఐ కార్యదర్శి గడిపె మల్లేష్‌లు మండలంలోని పందిల్ల, పొట్లపల్లి గ్రామాల్లో ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో ప్రజలను కలిసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మందపవన్, కరీంనగర్ జిల్లా కారదర్శి మర్రి వెంకటస్వామి, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

### అక్కన్నపేట మండలంలో..

అక్కన్నపేట మండలంలో సిపిఐ నాయకులు పల్లెపల్లెకు కార్యక్రమంలో భాగంగా ప్రజలను చైతన్యపరిచేందుకు అలాగే ఈ నెల 15న హుస్నాబాద్ బహిరంగసభను విజయవంతం చేసేందుకు ఇప్పలపల్లి, గోవర్దనగిరి, రేగొంగ, మల్‌చెరువుతండ, ధర్మారం గ్రామాల్లో ఉపాధి కూలీలను కలుసుకుని సభకు రావాలని విజ్ఞప్తి చేశారు.

# హరితహారం లక్ష్యసాధనకు ప్రణాళిక సిద్ధం చేయాలి : కలెక్టర్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి బ్యూరో, మే 11, ప్రభాతవార్త:**
తొమ్మిదవ విడత హరితహారానికి అన్ని ఏర్పాట్లతో సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ చాంబర్‌లో అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి 9వ విడత హరితహారాన్ని సన్నద్ధత, నర్సరీల పురోగతి, మొక్కల లభ్యత, గ్రామీణ ఉపాధిహామీ పనులలో లేబర్ మొబిలైజేషన్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సంగారెడ్డి జిల్లాలో 9వ విడత లక్ష్యసాధనకు ఈ సంవత్సరం 40.76 లక్షల మొక్కలు నాటుట లక్ష్యమన్నారు. తెలంగాణ క్రీడ ప్రాంగణాలకు, వైకుంఠధామాలకు బయో పెన్సింగ్ చేయాలని సూచించారు. పెద్ద మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని 659 నర్సరీలలో 69.11 లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నర్సరీలలో జూన్ వరకు మొక్కలు మరింత ఎపుగా ఎదిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, డిఆర్‌డిఏ అడిషనల్ పీడిలు, అటవీశాఖ ప్రతినిధి బలరాం తదితరులు పాల్గొన్నారు.

### చీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడాపోటీలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని మరింతగా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చీఫ్ మినిస్టర్స్ కప్-2023 క్రీడా పోటీల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ మినిస్టర్స్ కప్-2023 క్రీడా పోటీల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 15 నుండి 17 వరకు మండల స్థాయిలో అథ్లెటిక్స్, పుట్‌బాల్, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ అంశాల్లో పురుషులు, మహిళలకు వేర్వేరుగా క్రీడాపోటీలు నిర్వహించి, గెలుపొందిన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపించాలని సూచించారు. 15 నఉండి 36 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన వారందరు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. జిల్లా స్థాయిలో 11 రకాల క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 22 నుండి 24 వరకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించాల్సి ఉన్నందున మండల స్థాయి క్రీడలు పూర్తయిన వెంటనే మండలాల నుండి జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారుల జాబితాను అందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రామచందర్‌రావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగుకు ప్రజల నుండి చక్కని స్పందన

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్/వెల్దుర్తి, మే11 ప్రభాతవార్త:**
జిల్లాలో కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని, చక్కగా వినియోగించుకుంటున్నారని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గత జనవరి 19 నుండి నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాల పట్ల ప్రజలకు అవగాహన ఉండడం వల్ల స్వచ్ఛందంగా శిబిరాలకు తరలి వస్తూ నేత్ర పరీక్షలు చేయించుకుంటున్నారని అన్నారు. గురువారం మాసాయిపేట మండలం పోతాన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని, నర్సరీని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వయస్సు పైబడుతున్న, చూపు మందగిస్తున్న వారు అలక్ష్యం చేయకుండా వెంటనే కంటి వెలుగు శిబిరాల్లో నేత్ర పరీక్షలు చేయించుకొని సరైన కళ్ళజోడు వాడాలని అన్నారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్న తీరు, రికార్డులు, కంటి అద్దాలు, మందుల స్టాక్ రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రీడింగ్ అద్దాలను బఫర్ స్టాక్‌లో ఉంచుకోవాలని, అవసరమైన వారికి రీడింగ్ అద్దాలు వెంటనే అందించాలని, ప్రిస్క్రిప్షన్ అద్దాలను ఆర్డర్ పెట్టి వచ్చిన వెంటనే ఆశా కార్యకర్తల ద్వారా పంపిణీ చేయాలని సూచించారు. ప్రతి రోజు లక్ష్యం మేరకు నేత్ర పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయాలని సూచించారు. జిల్లాలో 469 గ్రామ పంచాయితీలు, 75 మున్సిపల్ వార్డులకు గాను ఇప్పటి వరకు 375 గ్రామ పంచాయితీలు, 70 వార్డుల్లో కంటి వెలుగు శిబిరాలు నిర్వహించి 3,95,977 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 42,498 మందికి రీడింగ్ కళ్ళద్దాలు, 33,897 మంది ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను అందజేశామని అన్నారు. ఇప్పటి వరకు నేత్ర పరీక్షలు చేయించుకున్న వారిలో 3,09,759 మందికి ఎటువంటి సమస్యలు లేవని నిర్ధారించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 29 గ్రామ పంచాయితీలు, 3 వార్డుల్లో శిబిరాలు కొనసాగుతున్నాయని, ఈ శిబిరాలు జూన్ 15 వరకు కొనసాగుతాయని అన్నారు. అనంతరం నర్సరీని పరిశీలించి ఇంటింటికీ ఆరు రకాల మొక్కల పంపిణీకి పెంచుతున్న పండ్లు, పూల మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చందునాయక్, మండల ప్రత్యేకాధికారి జయరాజ్, తహశీల్దార్ మాలతి, ఎంపీడీవో, సర్పంచి తదితరులు పాల్గొన్నారు.


వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

### మిసెల్స్-రూబెల్లా కార్యక్రమం కరపత్రం ఆవిష్కరణ

డిసెంబర్ 2023 నాటికి దేశం నుండి తట్టు, పొంగు వ్యాధిని అంతమోందించాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం మిసెల్స్-రూబెల్లా కార్యక్రమం చేపట్టిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం తన ఛాంబర్‌లో ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తట్టు, పొంగును అరికట్టడానికి భారత ప్రభుత్వం ఉచితంగా ఎంఆర్ వాక్సిన్ ఇస్తున్నట్లు తెలిపారు. 9 మాసాల నుండి 5 సంవత్సరాల పిల్లలందరికీ ఎంఆర్1, ఎంఆర్2 టీకాలు వేయించడం ద్వారా ఈ వ్యాధులను అరికట్టవచ్చన్నారు. కాబట్టి జిల్లాలోని 5 సంవత్సరాల లోపు పిల్లల తల్లిదండ్రులు తమ సంమీపంలోని అంగన్వాడీ కేంద్రాలకు తీసుకెళ్లి ఉచితంగా ఇచ్చే ఎంఆర్1, ఎంఆర్2 టీకాలను వేయించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చందు నాయక్, తెలంగాణ రాష్ట్ర సర్వేలెన్స్ మెడికల్ ఆఫీసర్ మురారి రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**చిన్నకోడూరు, మే 11 ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. గురువారం చిన్నకోడూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎఎంసి చైర్మన్ కొండం వనితరవీందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేం ద్రాలలో ధాన్యం అమ్ముకోవాలన్నారు.

**రసాయనిక ఎరువులు వినియోగించొద్దు**

రైతులు రసానియకఎరువులు వినియోగించొద్దని ఎంపిపి కూర మాణిక్య రెడ్డి అన్నారు. చిన్నకోడూరులో గురువారం జిలుగా, జనుము, పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు పంపిణీ చేసి మాట్లాడారు. రసాయనిక ఎరువులు వాడడం వల్ల పంట దిగుబడి తక్కువగా వస్తుందన్నారు. పచ్చిరొట్టె విత్తనాలు రైతులు నాటుకొని వరినాట్లు వేసేటప్పుడు దున్నుకుంటే పంట మంచి దిగుబడి వస్తుందన్నారు. భూములను సారవంతంగా చేయాలన్నారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కొండం వనతిరవీందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్య క్షుడు కాముని ఉమేష్‌చంద్రం, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్, ఎంపి టిసి పానుగంటి శారదరమేష్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపివో సోమిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాధాకృష్ణ శర్మ, కాముని శ్రీనివాస్, పిన్నింటి అబ్బిరెడ్డి, ఏవో మోహన్, సీపీ శ్రీనివాస్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## జానయ్యకు దళితరత్న అవార్డు



దళిత రత్న అవార్డు అందకుంటున్న దృశ్యం

**దుబ్బాక, మే 11, ప్రభాతవార్త :** దుబ్బాక మున్సిపాలిటీ దుంపలపల్లి వార్డుకు చెందిన బిట్ల జానయ్యకు రాష్ట్ర ప్రభుత్వం దళితరత్న అవార్డు ప్రకటించిందని మెదక్ ఎంపి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం దుబ్బాకలోని ఎంపి క్యాంపు కార్యాలయంవద్ద బిట్ల జానయ్యకు దళితరత్న అవార్డును ఎంపి అందజేశారు. అంతకుముందు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గన్నె వనితభూమిరెడ్డి, కౌన్సిలర్లు ఇల్లందుల శ్రీనివాస్, ఎంపిటిసి మాధవి, ఎఎంసి వైస్‌చైర్మన్ సి.హెచ్. పద్మయ్య, బిఆర్ఎస్ నాయకులు అధికం బాలకిషన్‌గౌడ్, చింత కృష్ణ పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో మెరిసిన ఎర్రవల్లి ఆణిముత్యం



విద్యార్థిని మానసను సన్మానిస్తున్న సర్పంచ్ భాగ్యబిక్షపతి

**మర్కుక్, మే 11 (ప్రభాతవార్త):** పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలు బుధవారం విడుదల కాగా ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఎర్రవల్లి గ్రామానికి చెందిన చింతకాయల కనకయ్య కూతురు మానస 9.8 జిపిఏ మార్కులు సాధించింది. జగదేవ్‌పూర్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో మండల టాపర్‌గా నిలిచిన సందర్భంగా ఎర్రవల్లి సర్పంచ్ భాగ్యబిక్షపతి ఆధ్వర్యంలో మానసను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కనకయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాల్‌రాజు, నాయకులు కిష్టారెడ్డి, వార్డు సభ్యులు శేఖర్, శ్రీశైలం, రాంమోహన్‌రెడ్డి, వెంకటేష్, మహేందర్ పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివి దేశ సేవ చేస్తాం : విద్యార్థుల మనోగతం




కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో 10 జిపిఎ సాధించిన విద్యార్థులు

**కొండపాక, మే 11, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కుకునూరుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇద్దరు విద్యార్థినిలు పదవ తరగతిలో 10 జిపిఎ సాధించారు. లకుడారం గ్రామానికి చెందిన కానుగుల నర్సింలు కూతురు అంజన, మాత్‌పల్లికి చెందిన చిలివేరు వెంకటేశం కూతురు అఖిల ఉన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు 10 జిపిఎ సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని కె.అంజన మాట్లాడుతూ ఇంటర్‌మీడియాట్‌లో సైన్స్ సబ్జెక్ తీసుకొని డాక్టర్ అయి పెదలకు సేవ చేయాలని ఉందన్నారు. అదే విధంగా మాత్‌పల్లి గ్రామానికి చెందిన సిహెచ్ అఖిల మాట్లాడుతూ ట్రిపుల్ ఐటిలో చేరి ఇంజనీరింగ్ చదివి దేశానికి సేవ చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి, తిమ్మారెడ్డిపల్లి ఎంపిటిసి దేవి రవీందర్, మాత్‌పల్లి సర్పంచ్ బచ్చలి మహిపాల్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భాలకిషన్ విద్యార్థులను అభినందించారు.

## 46వ రోజుకు చేరిన రెవెన్యూ డివిజన్ దీక్షలు




రిలే నిరాహార దీక్ష చేస్తున్న జేఏసీ నాయకులు

**రామాయంపేట, మే 11, ప్రభాతవార్త :** రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 46వ రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా అఖిలపక్షం నేతలు మాట్లాడుతూ రామాయంపేట ప్రజల అభీష్టం మేరకు రామాయంపేటను డివిజన్‌గా ప్రకటించి తదనంతరం అభివృద్ధి కార్యక్రమాలను అనగా డిగ్రీ కళాశాల, అంతర్గత రహదారులను, బస్ డిపోను, తదితర అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

**రెవెన్యూ డివిజన్ విషయమై మైనంపల్లిని కలిసిన జేఏసీ నాయకులు**

**రామాయంపేట, మే 11, ప్రభాతవార్త :** రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయమై గురువారం జేఏసీ నాయకులు హైదరాబాద్‌లో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఎంఎస్ఎస్‌వో చైర్మెన్ మైనంపల్లి రోహిత్‌ను కలిసి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయం తెలిపారు. అందుకు వారు వెంటనే స్పందించి తప్పకుండా రామాయంపేట రెవెన్యూ డివిజన్ సాధించి తీరుతామని దృఢమైన నమ్మకంతో మాకు మాట ఇవ్వడం జరిగిందని జేఏసీ నాయకులు తెలిపారు.

# రైతుల అభివృద్ధే సిఎం కెసిఆర్ లక్ష్యం

### ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, మే 11 (ప్రభాతవార్త):** రైతుల ఆర్థికాభివృద్ధే సిఎం కెసిఆర్ లక్ష్యమని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అంగడికిష్టాపూర్, పాములపర్తి, ఎర్రవల్లి, శివారువెంకటాపూర్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, సర్పంచ్‌లు భాగ్యబిక్షపతి, మంజులనర్సింలు, లక్ష్మీరాములుగౌడ్‌తో కలిసి ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడి సర్కార్ రైతులు పండించిన పంట కొనుగోలులో రైతులకు సహకరించకపోయినా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజను గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలుచేస్తుందన్నారు. రైతులకు అందుబాటులో ఉండేందుకే గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తుందని తెలిపారు. చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర అందజేసి కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్యపడ వద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి నరేందర్, ఆర్ఐ నర్సింలు, ఏఓ నాగేందర్‌రెడ్డి, ఏఈఓ రజినికాంత్, ఐకెపి ఏపిఎం ఆనంద్, సిసి కవిత, నాయకులు సుదర్శన్, తుమ్మల కనకయ్య పాల్గొన్నారు.



అంగడికిష్టాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రతాప్‌రెడ్డి

**పేదింటి ఆడబిడ్డకు పుస్తెలు, మెట్టెల పంపిణీ**

**మర్కుక్, మే 11 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన సోమ మంగ, పాండు దంపతుల కూతురు లిఖిత వివాహానికి గురువారం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలతో కలిసి పుస్తెమెట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు పుస్తెమెట్టెలు, ఆర్థిక సహాయాలు అందజేస్తున్న ఎంపిపి పాండుగౌడ్‌కు అభినందనలు తెలిపారు. మండల అభివృద్ధికి అన్ని విధాలా ప్రభుత్వం తరపున సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్‌రెడ్డి, కృష్ణాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సిలివేరు శ్రీనివాస్‌గౌడ్, దుర్గాప్రసాద్, సుధాకర్, శ్రీనివాస్, నరేష్, మల్లేష్, బాల్‌నర్సు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిదులు, నాయకులు

## '10'లో ప్రతిభచాటిన విద్యార్థులకు సన్మానం

**వెల్దుర్తి, మే 11 ప్రభాతవార్త:** ఉమ్మడి వెల్దుర్తి మండల స్థాయిలో పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులను గురువారం సన్మాన కార్యక్రమం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, తహశీల్దార్ నాగవర్ధన్, ఎస్ఐ మధుసూదన్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు సాంబయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలస్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న శివసాయి, ద్వితీయస్థానంలో నిలిచిన ఆనంద్, తృతీయస్థానంలో నిలిచిన రాజరాజేశ్వరిలను ఘనంగా సన్మానించారు. గ్రామం, పాఠశాలకే కాకుండా తల్లిదండ్రులకు మంచి పేరె తెచ్చారని, మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం ఎంతో గర్వించదగ్గ విషయమని వారు అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బలరాంరెడ్డి, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేశం, ఉపాధ్యాయులు యాదయ్య, నవీన్, సాయిరాం, పాఠశాల పీడీ ప్రతాప్‌సింగ్‌లను సైతం సన్మానించారు.

## క్రీడోత్సవాలను జయప్రదం చేయాలి : ఎంపిపి



మాట్లాడుతున్న ఎంపీపీ జంగం శ్రీనివాస్

**పెద్దశంకరంపేట, మే 11 ప్రభాతవార్త:** ఈ నెల 15వ తేదీ నుండి 17వ తేదీవరకు మండలస్థాయిలో నిర్వహించే క్రీడోత్సవాలను జయప్రదం చేయాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో క్రీడాపోటీలకు సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల స్థాయిలో కోకో, పరుగు, కబడ్డీ తదితర పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడంతో పాటు ప్రథమ స్థాయిలో నిలిచిన వారికి జిల్లా స్థాయిలో పాల్గొనే అవకాశం ఉటుందన్నారు. ఈ నెల 13వ తేదీ శనివారం సాయంత్రం వరకు క్రీడోత్సవాలలో పాల్గొనేవారు తమ పేర్లను స్థానిక ఎమ్మార్సీలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నీసా, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళీ పంతులు, పీడీ నాగరాజు, పీఈటీలు నర్సింలు, హరిత, ప్రధానోపాధ్యాయులు చామచంద్ర చారి పాల్గొన్నారు.

## 15 నుంచి క్రీడా పోటీలు : ఎంపిడివో



మాట్లాడుతున్న ఎంపీడీవో శంకర్

**అల్లాదుర్గం, మే 11 ప్రభాతవార్త:** సిఎం కేసీఆర్ కప్ క్రీడల దరఖాస్తుల విషయమై గురువారం అల్లాదుర్గంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఇంచార్జి ఎంపీడీవో శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈనెల 15,16,17వ తేదీల్లో అల్లాదుర్గం క్రీడా ప్రాంగణంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రీడల్లో పాల్గొని గెలుపొందిన వారిని మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపికచేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆధార్‌కార్డుతో 14వతేదీలోగా మండల విద్యాధికారి కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వైజర్ కాశీనాథ్, మండల పంచాయితీ అధికారి సయ్యద్, ఫిజికల్ డైరెక్టర్ అశోక్, పీఈటీలు స్వరూపరాణి, సత్యనారాయణగౌడ్, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు అంజియాదవ్, ఎంపీటీసీ దశరథ్, వివిధ పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

## పుస్తె మెట్టెల వితరణ

**చిన్నశంకరంపేట, మే 11, ప్రభాతవార్త:** మండల పరిధి అంబాజీపేట గ్రామానికి చెందిన సాయమ్మ, శ్రీనుల కూతురు ప్రియాంక వివాహం గురువారం నిర్వహించగా మైనంపల్లి స్వచ్ఛంధ సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్ పుస్తె మెట్టెలనుపంపగా స్వచ్ఛంధసంస్థ సభ్యులు లక్ష్మణ్, సురేందర్ వారికి అందించారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, మే 11, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం అంబాజీపేట గ్రామానికి చెందిన సాయవ్వ, శ్రీనివాస్ కుమార్తె ప్రియాంక వివాహనికి పీసీసీ సభ్యులు మ్యాడం బాలక్రిష్ణ ఆర్థిక సహాయం పంపగా కాంగ్రెస్ నాయకులు గురువారం కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యంగౌడ్, మల్లేష్, రమేష్, నర్సింలు, శ్రీనివాస్, నవీన్ తదితరులున్నారు.

## ప్రమాదశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

**పెద్దశంకరంపేట, మే11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగారెడ్డిపేట చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పెద్దశంకరంపేట ఎస్ఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డిపేట గ్రామానికి చెందిన లోక సాయిబాబా (33) గ్రామ శివారులో ఉన్న చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లగా ప్రమాదశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారని వివరించారు. మృతుడి భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



నిరుద్యోగ మార్చ్‌కు తరలి వెళ్తున్న బీజేపీ నాయకులు

## నిరుద్యోగ మార్చ్‌కు తరలి వెళ్లిన బిజెపి నాయకులు

**పెద్దశంకరంపేట, మే 11 ప్రభాతవార్త:** సంగారెడ్డిలో నిర్వహిస్తున్న నిరుద్యోగ మార్చ్‌కు మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ ఆధ్వర్యంలో గురువారం పలువురు బీజేపీ నాయకులు, నిరుద్యోగులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరుద్యోగ మార్చ్‌కు మండలం నుండి అధిక సంఖ్యలో నిరుద్యోగులు, బీజేపీ నాయకులు తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేస్తూ పాలనను కొనసాగిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరూ కలిసి నియంతృత్వ కేసీఆర్ పాలనను పారద్రోలేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. మండల బీజేపీ నాయకులు కాశీరాం, దమ్ము సాయిలు, శ్రీనివాస్, రాజు పటేల్, సుధాకర్, అంజయ్య, రవి తదితరులు తరలి వెళ్లారు.

**బిజెపి జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో...**



నిరుద్యోగ మార్చ్‌కు తరలి వెళ్తున్న బీజేపీ నాయకులు

**మెదక్ అర్బన్, మే11 ప్రభాతవార్త:** సంగారెడ్డిలో నిర్వహిస్తున్న నిరుద్యోగ మార్చ్‌కు బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నాయకులు, నిరుద్యోగులు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరుద్యోగ మార్చ్‌కు అధిక సంఖ్యలో నిరుద్యోగులు, బీజేపీ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేస్తూ పాలనను కొనసాగిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరూ కలిసి నియంతృత్వ కేసీఆర్ పాలనను పారద్రోలేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. తరలి వెళ్లిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్ధన్‌రెడ్డి, నాయకులు తాళ్లపల్లి రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధుసూదన్, అధ్యక్షులు నాయిని ప్రసాద్, రంజిత్‌రెడ్డి, ప్రభాకర్, సంతోష్‌చారి తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మాణిక్‌ప్రభు జాతర ఉత్సవాలు



బోనాల ఊరేగింపు దృశ్యం

**పెద్దశంకరంపేట, మే 11 ప్రభాతవార్త:** మండలపరిధిలోని మక్త లక్ష్మాపూర్ గ్రామంలో గురువారం నుండి మాణిక్ ప్రభు జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు గురువారం స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, సాయంత్రం బోనాల ఊరేగింపు కార్యక్రమం భక్తులు నిర్వహించారు. ఈ నెల 12వ తేదీన బండ్ల ఊరేగింపు, 13వ తేదీన కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని గ్రామ సర్పంచి కవితా రమేష్, గ్రామ పెద్దలు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గత 31 సంవత్సరాలుగా మక్త లక్ష్మాపూర్‌లో ఈ జాతర ఉత్సవాలు గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహిస్తున్నారు. మాణిక్ ప్రభు జారత ఉత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని గ్రామ పెద్దలు కోరుతున్నారు.

## పేదింటి ఆడబిడ్డల వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

**కొల్చారం, మే11 ప్రభాతవార్త:** ఆరుగురు పేదింటి ఆడబిడ్డల వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రామిరెడ్డి రఘువీరారెడ్డి గురువారం పుస్తె మెట్టెలు అందజేశారు. మండలపరిధలోని అప్పాజిపల్లి గ్రామానికి చెందిన కన్నెబోయిన ఎల్లమ్మ, పోచయ్య దంపతుల కుమార్తె భవాని, పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన బోల జ్యోతి, రాములు దంపతుల కుమార్తె దివ్య, వరిగుంతం గ్రామానికి చెందిన బానోత్ శాంతి, గోవర్ధన్ దంపతుల కుమార్తె కవిత, నాయిని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన కొప్పల మరియమ్మ, నర్సింలు దంపతుల కుమార్తె మమత, కిష్టాపూర్ గ్రామానికి చెందిన అక్కెం నిర్మల, రాజు దంపతుల కుమార్తె నిఖిత, ఎనగండ్ల గ్రామానికి చెందిన మన్నె రుక్కమ్మ, పోచయ్య దంపతుల కుమార్తె నవనీతల వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు కుటుంబాలను ఆర్థిక సహాయం అందజేసిన మహేష్‌గుప్త

**శివ్వంపేట, మే 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెన్నాపూర్ గ్రామానికి చెందిన గుమ్మల పెంటమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మహేష్‌గుప్త వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన చాకలి రాములు పరామర్శించి రూ. 5 వేల అందజేశారు.

**పేద వధువు వివాహానికి రూ. 10 వేలు సహాయం..**

శివ్వంపేటకు గొండ స్వామి కూతురు వివాహానికి గాను జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త గురువారం రూ. 10 వేలు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది పలువురికి కుట్టు మిషన్లు కూడా గురువారం ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీనవాస్‌గౌడ్, బోళ్ల భారతి భిక్షపతి, ఉప సర్పంచులు ఆర్. పద్మ వెంకటేష్, ప్రభాకర్‌రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాంచద్రంగౌడ్, నాయకులు లక్ష్మీనర్సయ్య, ముద్దగల్ల రాజు, భాస్కర్ నాయక్, ఖదీర్, దావూద్, వంజరి కొండల్, గౌరిశంకర్, దొడ్ల అశోక్, షేక్ అలీ, పంబాల సంతోష్, త్రినేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న చాడ వెంకటరెడ్డి

## అక్కన్నపేట మండలంలో పర్యటించిన చాడ

**అక్కన్నపేట, మే 11, ప్రభాతవార్త :** ప్రజాసమస్యల పరిష్కారానికి తమ వంతుగా ఎంతటి త్యాగానికైనా సిద్ధమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఆయన కట్కూర్, చాపగానితండాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, జాగీరు సత్యనారాయణ, కొయ్యడ సృజన్‌కుమార్, ఎడల వనేష్, కొమ్ముల భాస్కర్, జేరిపోతుల జనార్ధన్, కొమ్ముల పరుశరాములు పల్లెపల్లెకు కార్యక్రమంలో భాగంగా కలుసుకుని గిరిజనుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ రైతాంగం పంటలను పరిశీలించి మౌలిక సదపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా తదడాల్లో తాగునీటి సమస్య, రహదారులు, ఇంటి నివేశనాస్థలాలు, ఇంటి నిర్మాణాల కోసం సిపిఐ పక్షాన పోరు చేసి సాధిస్తుందని ధీమాను కల్పించారు.

## పేదలకు వరం కంటివెలుగు శిబిరాలు : ఎంపిపి

**చిన్నకోడూరు, మే 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెలుకపల్లిలో గురువారం కంటివెలుగు శిబిరాన్ని వైస్ ఎంపిపి కీసర పాపయ్య, సర్పంచ్ జీవితబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటివెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షల అనంతరం అవసరం ఉన్నవారికి ఉచితం అద్దాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అపర్ణ కార్తీక్‌రెడ్డి, ఎంపిడిఓ ఎంపివో, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మైసమ్మవాగు తండాలో కంటివెలుగు

**అక్కన్నపేట, మే 11, ప్రభాతవార్త:** అక్కన్నపేట మండలం మైసమ్మవాగు తండలో గురువారం కంటివెలుగు శిబిరాన్ని జడ్పీటిసి సభ్యురాలు భూక్య మంగశ్రీనివాస్ ప్రారంభించి శిబిరంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటివెలుగు శిబిరాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ అక్కన్నపేట అధ్యక్షుడు, ఎంపిటిసి సభ్యులు పెసరు సాంబరాజు, ఎంపివో కవికుమార్, ఇంచార్జి సెక్రటరీ లక్ష్మీకాంతారావు, వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

**మల్‌చెరువుతండా సర్పంచ్‌ను పరామర్శించిన సాంబరాజు ..**

మండలంలోని మల్‌చెరువుతండ గ్రామ సర్పంచ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంగనర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అతడిని బిఆర్ఎస్ అధ్యక్షులు పెసరు సాంబరాజు పరామర్శించారు. మల్లంపల్లి సర పంచ్ మార్క తిరుపతి పరామర్శించిన వారిలో ఉన్నారు.

## హిందూ ధర్మానికి సిఎం కెసిఆర్ పెద్దపీట : ఎంపి

**దుబ్బాక, మే 11, ప్రభాతవార్త :** హిందూ ధరా మ్మనికి సిఎం కెసిఆర్ పెద్ద పీట వేస్తున్నారని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం దుబ్బాకలోని ఎంపి క్యాంపు కార్యాలయంలో ఆయన మహా చండీ హోమం నిర్వహించారు. అనంతరం 630 మంది హనుమాన్ మాలధారణ స్వాములకు భిక్ష ప్రసాదం, పండ్లు, తాంబులం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం సిఎం కెసిఆర్ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. యాదాద్రి దేవాలయం పునర్‌నిర్మాణమే ప్రత్యక్ష సాక్షమన్నారు. త్వరలో కొండగట్టు అంజన్న ఆలయాన్ని దేశంలోనే అద్భుత దేవాలయంగా తీర్చిదిద్దేందుకు సిఎం సంకల్పించారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గన్నె వనితభూంరెడ్డి, జడ్పీటిసి కడతాల రవీందర్‌రెడ్డి, ఎంపిటిసి మాధవిరెడ్డి, కౌన్సిలర్లు అస యాదగిరి, ఇల్లందుల శ్రీనివాస్, కూరపాటి బంగారయ్య, బిఆర్ఎస్ నాయకులు కొత్త కిషన్‌రెడ్డి, చింతల కృష్ణ, రొట్టె రాజమౌళి, పందు తదితరులు పాల్గొన్నారు.

## అంథత్వ నివారణ కోసమే కంటి వెలుగు : ఎమ్మెల్సీ

**కొండపాక, మే 11, ప్రభాతవార్త :** అందత్వాన్ని తొలగించడానికే కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారని ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి అన్నారు. గురువారం అంకిరెడ్డిపల్లి, తిమ్మారెడ్డిపల్లి గ్రామాల్లో కంటివెలుగు కార్యక్రమాన్ని రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దేవి రవీందర్, ఎంపిపి ర్యాగళ్ల సుగుణ దుర్గయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు మల్లమారి రవీందర్, బడెకోల్ లావణ్య నర్సింలు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ నల్మాస్ వెంకటేశం, ఆత్మ కమిటీ డైరెక్టర్ సున్నం భాస్కర్, అంకిరెడ్డిపల్లి ఉప సర్పంచ్ జాలిగామ నర్సింగరావు, నాయకులు రాసుల నరేందర్, కాశిరెడ్డి భూపాల్‌రెడ్డి, తేలు యాదగిరి, వంగ శ్రీనివాస్, లింగం గౌడ్, అకుల ప్రవీణ్, కనకసేన, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట గ్రామంలో కంటివెలుగు ప్రారంభం

**మెదక్, మే 11, ప్రభాతవార్త :** నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో గురువారం సర్పంచ్ తమ్మన్నగారి కృష్ణవేణిమధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అందె ఇందిరాకొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమం గ్రామంలో 12రోజులవరకు కొనసాగుతుందని, ప్రజలు కంటి పరీక్షలు చేయిచుకుని ప్రభుత్వం అందించే ఉచిత కంటి అద్దాలను పొందాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఉజ్వల రాణి, డాక్టర్ సౌజన్య, ఆప్తోమెటిక్ సాగర్, ప్రశాంత్‌రెడ్డి, ఇంచార్జ్ కార్యదర్శి నర్సింలు, మాజీ సొసైటీ చైర్మెన్ మధుసూదన్‌రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు రాజేష్, సత్తయ్య, బాపురెడ్డి, బిక్షపతిరెడ్డి, ఏఎన్ఎంలు అరుణ, అంజలి, కళ్యాణి, ఆశా వర్కర్లు పద్మ, పావని, అంగన్‌వాడి టీచర్లు రాజమణి, లలిత ప్రజలు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపిపి హరికృష్ణ



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ హరికృష్ణ

**శివ్వంపేట, మే11 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం రెడ్యాతండా గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం 13 లక్షలతో ఎన్ఆర్‌జీఎస్ చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్ సర్పంచి రంగీలాఆంజనేయులుతో కలిసి ప్రారంభించారు. మండలంలోని దాదాపు అన్ని గిరిజన తండాల్లో సీసీ రోడ్ల పనులు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారం పూర్తయ్యాయని ఎంపీపీ హరికృష్ణ మాట్లాడుతూ అన్నారు. శివ్వంపేట మండలాన్ని అభివృద్ధిలో ముందుంచాలనే లక్ష్యంతో అందరినీ కలుపుకొని పని చేస్తున్నట్లు హరికృష్ణ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచులు బాలమణి నరేందర్, బానోత్ సోని రవినాయక్ తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**శివ్వంపేట, మే11 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం తాళ్లపల్లి తండాలో గురువారం జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న నర్సాపూర్ శాసన సభ్యులు మదన్‌రెడ్డితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. తాళ్లపల్లి తండాకు చెందిన గుగులోత్ స్వరూప, నేవీలాల్ నాయక్ దంపతుల కూతురు గీతాంజలి, లక్ష్మణ్‌నాయక్‌ల వివాహం ఘనంగా జరిగింది. వివాహవేడుకల్లో పాల్గొన్న వారు వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకలకు హాజరైన వారిలో మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, సర్పంచి శేఖర్, ఎంపీటీసీ సభ్యులు గోవింద్ నాయక్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సూర్యం చౌహాన్, ఆకుల శ్రీనివాస్‌గౌడ్, గేమ్‌సింగ్, సక్రునాయక్, ధనవావత్ గన్యానాయక్, ఈశ్వర్ నాయక్, విజయ్‌సింగ్, రాంచందర్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.



అమ్మవారి దర్శనానికి క్యూకట్టిన భక్తులు

## బోరంచలో ఘనంగా పోచమ్మతల్లి జాతర

**మనూర్, మే 11, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో నల్లపోచమ్మ తల్లి ఆలయంలో గురువారం 3వ వారం జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగాయి. జాతర ఉత్సవాలకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి భక్తులకు ఇబ్బందులు కల్గకుండా ఆలయ నిర్వాహకులు ప్రత్యేకంగా క్యూలైన్‌లను ఏర్పాటు చేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ లక్ష్మన్ తన సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దు స్వామి, నాగయ్యస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం



పర్యావరణ పరిరక్షణపై పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, మే 11, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి పారిశ్రామికవాడలో న్యూల్యాండ్ పరిశ్రమ ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి సౌజన్యంతో గురువారం కాలుష్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొంతపల్లి పారిశ్రామిక వాడలో ఉన్న అన్ని పరిశ్రమల ప్రతినిధులు పాల్గొని ముందుగా బొంతపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి అధికారి పాఠక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి మనిషి జీవనశైలిలో మార్పు రావాలని, ప్లాస్టిక్ నియంత్రణ కార్యక్రమం చేపట్టాలని, నిత్యవసర వస్తువులకు వాటి ప్రతి ప్లాస్టిక్ కవర్ బ్యాండ్ చేయాలని, వాటర్ బాటిళ్లు వాడొద్దని, ప్రతి ఇంటి ఆవరణంలో మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని పరిశ్రమలల్లో కాలుష్యాన్ని అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని వీలైనంత మటుకు పరిశ్రమ లోపల వెలుపల మొక్కలు నాటి జీవన మనుగడను కాపాడాలని పేర్కొన్నారు. న్యూల్యాండ్ పరిశ్రమ ప్రతినిధి వెంకటరెడ్డి, గ్రాండ్ వెల్స్ శివారెడ్డి, రక్షిత డ్రగ్స్ శేషాద్రి నాయుడు, హెట్రో, డెనిస్కో, వీర్కో డ్రగ్స్, సిగాచి తదితర పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా డిసిఎం.. బైక్ ఢీ

### యువకుడికి గాయాలు

**దుబ్బాక, మే 11, ప్రభాతవార్త:** ఎదురెదురుగ వస్తున్న డీసీఎం బైక్ ఢీకొని యువకుడికి గాయాలైన సంఘటన దుబ్బాక మున్సిపాలిటీలో గురువారం చోటు చేసుకుంది. దుబ్బాక పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మిరుదొడ్డి మండలం కాసులాబాద్ గ్రామానికి చెందిన రాగుల స్వామి(26) దుబ్బాక నుంచి ద్విచ క్ర వాహనంపై హబ్సిపూర్ వైపు వెళ్తున్నాడు. సిద్దిపేట నుంచి దుబ్బాకకు వస్తున్న డీసీఎం రామసముద్రం చెరువు కట్టకింద ఉన్న ఓ బార్ సమీపంలో స్వామి నడుపుతున్న బైక్, డీసీఎం ఎదురెదురుగా ఢీ కొనడంతో ద్విచక్ర వాహనం ధ్వంసమైంది. స్వామికి తీవ్ర గాయాలయ్యాయి, చికిత్స నిమిత్తం స్వామిని దుబ్బాక ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి సిద్దిపేట జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## చెడు అలవాట్లకు బానిసైన వ్యక్తి ఆత్మహత్య

**జహీరాబాద్, మే 11, ప్రభాతవార్త:** చెడు అలవాట్లకు బానిసైన వ్యక్తి భార్యతో గొడవ పడి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిరాగ్‌పల్లి పోలీసు ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ కాశీనాథ్ కథనం ప్రకారం...పోలీసు ఠాణా పరిధిలోని నందు నాయక్ తండాకు చెందిన తుకారాం రాథోడ్ (40) మద్యంకు బానిసై పనిపాట లేకుండా చిల్లర తిరుగుళ్లు తిరుగుతూ ఉండటంతో భార్య చెడు అలవాట్లు వద్దని భర్తను మందలించడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. తుకారం రాథోడ్ జీవితంపై విరక్తి పొంది గుర్తు తెలియని పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నం చేశాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు తుకారాంను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే తుకారం మృతి చెందినట్లు డాక్టర్ ధృవీకరించారన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## ఆర్థిక ఇబ్బందులతో కూలి ఆత్మహత్య

**చిన్నశంకరంపేట,మే11, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో ఓ కూలి మృతి చెందిన సంఘటన మండల పరిధి కామారం తండా శివారులో గురువారం చోటు చేసుకుంది. ఇంచార్జి ఎస్ఐ పోచయ్య తెలిపిన కథనం ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన రాజేష్(30), చిన్నశంకరంపేట శివారులోని ఓ పరిశ్రమలో కూలి పనులు చేసుకుంటూ అన్న రమేష్ వద్ద ఉంటున్నాడు. బుధవారం విధులకు వెళ్లి సాయంత్రమైన ఇంటికి చేరలేదు. అన్న రాజేష్ గాలించగా కామారం శివారు వద్ద రాజేష్ విషం త్రాగి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. వెంటనే మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో భాగ్యనగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించారు. అన్న రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

### -అందోల్ శాసన సభ్యులు క్రాంతికిరణ్

**రాయికోడ్, మే 11, ప్రభావార్త:** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్, జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డిలు అన్నారు. గురువారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని పటేల్ వెంచర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని మార్కెట్ కమిటి యార్డు నుంచి పటేల్ వెంచర్ వరకు డప్పు వాయిద్యాలతో యువకుల కేరింతల మధ్య, గిరిజన మహిళల నృత్యాల మధ్య భారీ ర్యాలీ కొనసాగింది. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ మాజీ మంత్రులు దామోదర్ రాజనర్సింహా, బాబుమోహన్‌లు స్థానికులు కారని, వలస పాలకులని, వారు ఓడినా, గెలిచినా ప్రజల సమస్యలు పట్టించుకోరని, అందుకే నియోజకవర్గ ప్రజలు వారిని దూరం పెట్టారని గుర్తు చేశారు. ఎంపిపి మమత అశోక్, జడ్పీటిసి మల్లికార్జున్‌పాటిల్, వట్పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ రజినీకాంత్, జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, నాయకులు జగన్మోహన్‌రెఉడ్డి, ఫైతర సాయికుమార్ పాల్గొన్నారు.

## 15 నుంచి చీఫ్ మినిస్టర్ టోర్నమెంట్

**మనూర్, మే 11, ప్రభాతవార్త:** ఈ నెల 15వ తారీఖు నుంచి 18వ తేదీ వరకు మండల కేంద్రమైన మనూర్‌లో మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ షాజలోద్దీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 15 నుంచి 36 సంవత్సరాల వయసు గల క్రీడాకారులు పోటీల్లో పాల్గొనవచ్చున్నారు.

### కిడ్స్‌వేర్ బ్రాండ్ అంబాసిడర్‌గా కాజల్ అగర్వాల్

బాడీకేర్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ భారతదేశంలో కిడ్స్వేర్‌యొక్క ప్రధాన తయా రీదారులలో ఒకటైన సింఘం నటి కాజల్ అగర్వాల్ తన కిడ్స్వేర్ బ్రాండ్ అంబాసి డర్‌గా గొప్ప సహకారాన్ని ప్రకటించడం ఆనందంగా ఉంది. 30సంవత్సరాలకుపైగా దేశంలో ఉన్న మిలియన్ల మంది తల్లులచే విశ్వసించబడిన కాజల్ అగర్వాల్ ఈ భాగస్వామ్యం మార్కెట్లో బలమైన బ్రాండ్ పొజిషనింగ్ను ప్రోత్సహిస్తుంది.





వరి కొనుగోలు కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం, వరి కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం

# కొనుగోలు కేంద్రంలో రైతులతో చెలగాటం

**రికమండేషన్ ఉంటే మ్యాచర్ లేకున్నా కొనుగోలు పలుకుబడి లేకుంటే వారాల తరబడి నిరీక్షణ**

**సంగారెడ్డి, మే 11, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్కల్‌లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో ఐకెపిలో పని చేస్తున్న మహిళ తన ఆడిందే ఆటగా పాటిందే పాటగా మారిపోయింది. గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రానికి తమ బంధువులు, పెద్దల రికమండేషన్‌తో వచ్చిన వారి వరి ధాన్యాన్ని మ్యాచర్ చూడకుండానే రాత్రి 11 గంటల తరువాత నేరుగా లారీలలో లోడ్ చేయించడం, సమాన్య రైతులు తెచ్చిన ధాన్యంను తర్వాత తీసుకుంటానని వ్యంగంగా సమాదానాలు ఇస్తూ రైతులకు ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలతో ఇబ్బందులు పడ్డతాము కొనుగోలు కేంద్రాల వద్ద సైతం సతమతమవకతప్పడం లేదని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని అధికారులను సూచిస్తున్న పుల్కల్ కేంద్రంలో మాత్రం సిఎం మాటలకు పక్కనబెడుతూ తమ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గోపాల్‌కు పద్మశాలి సంఘం సభ్యత్వ నమోదు పుస్తకాలను అందజేస్తున్న దృశ్యం

## పద్మశాలీల ఐక్యతతోనే అభివృద్ధి : సత్యనారాయణ

**సదాశివపేట, మే 11, ప్రభాతవార్త:** పద్మశాలీలు ఐక్యతతో ముందుకు సాగితే అభివృద్ధి చెందడం తధ్యమని పద్మశాల సంఘం జిల్లా అధ్యక్షులు గుండు సత్యనారాయణ అన్నారు. ఈ నెల 16వ తారీఖున జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని వైఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే పద్మశాలి సంఘం రాష్ట్ర ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గురువారం చేనేత సహకార సంఘంలో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 16న నిర్వహించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిన అవసరం ప్రతి పద్మశాలిపై ఉందన్నారు. పట్టణంలోని ఏడు కాలనీల పద్మశాలీలకు సభ్యత్వ నమోదు పుస్తకాలను అందచేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్పాల శ్రీనివాస్, రాష్ట్ర యువత అధ్యక్షులు గందేమల్లె రాజు,పట్టణ పురపాలక సంఘం వైస్ చైర్మన్, చేనేత సహకార సంఘం అధ్యక్షులుగోపాల్, పద్మశాలి సంఘం అధ్యక్షులు అంబటి విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి సిల్వర్ రవి, సంగారెడ్డి కోశాధికారి గుజ్జరి రుక్క య్య, పట్టణ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మార్కండేయ, చేనేత సహకార సంఘం మేనేజర్ సిల్వర్ ఎంకన్న, చింత ఆనంద్, మునిపల్లి రామక్రిష్ణ, ఆంజనేయులు, రవీందర్,శేఖర్, పట్టణ ఏడుకేరిల పద్మశాలి సంఘంఅధ్యక్ష, కార్యర్శులు పాల్గొ న్నారు.

## తడ్కల్‌లో నిత్యావసర సరుకుల పంపిణీ



గండప్పకు నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కంగ్టి, మే 11, ప్రభాతవార్త:** మండలంలోని తడ్కల్ గ్రామానికి చెందిన గుండప్పకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను గురువారం పంపిణి చేశారు. గుండప్ప గత 40 సంవత్సరాలుగా ఆర్‌ఎంపి డాక్టర్‌గా మండలంలోని 15 గ్రామాల ప్రజలకు చికిత్సలు అందచేస్తూ అందరి వాడుగా ఉన్నారు. ఇటీవల కుటుంబ సభ్యులు గుండప్పను వదిలేసి వెళ్లిపోవడంతో మానసికంగా ఇబ్బంది పడుతూ మతిస్థిమిత్తం కోల్పోయి అవస్థలు పడుతున్నట్లు తెలుసుకుని నెలకు సరిపడా సరుకులను అందచేశారు. కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుఉ పొట్టి ప్రవీణ్ శంకర్ గౌడ్, నాయిబ్రహ్మణ సంఘం జిల్లా కో-ఆర్డినేటర్ ముంగలి నరేందర్, కష్ణగౌడ్, పండరి గౌడ్, పవన్, మహేష్, జలీల్, బీరుగొండ, మాజీ ఉప సర్పంచ్ సంజీవ్‌రావు, గంగారాం జైపాల్‌రెడ్డి, కాలే రాజు, అశోక్, విఠల్, ఉపేందర్‌రెడ్డి, కల్లు గీత కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు చంద్రకాంత్ గౌడ్ ఉన్నారు.

## సమయపాలన పాటించని ఎంపిపి సిబ్బంది



అధికారులు రాక ఖాళీగా ఉన్న కుర్చీల దృశ్యం

**నాగల్‌గిద్ద, మే 11, ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి సిబ్బంది సమయసారణి పాటించకపోడంతో కార్యాలయంలోని కుర్చీలు ఎదురుచూడాల్సి వస్తోంది. మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించే సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లతో పాటు కంప్యూటర్ ఆపరేటర్‌లు విధులకు సమయ సారణికి అనుగుణంగా విధులకు హాజరుకాలేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాల నుంచి కార్యాయలానికి పనుల మీద వచ్చి ప్రజలకు ఖాళీ కుర్చీలు కానరావడంతో చేసేది లేక వచ్చిన దారినే తమ తమ గ్రామాలకు తిరిగిపోతున్నారన్న ఆరోపణలు బలంగా వినవస్తోంది. సిబ్బంది సమయానికి హాజరుకాకపోవడాన్ని ఎంపిడి కవ్‌లాస్ రాజశేఖర్ దృష్టికి తీసుకుపోగా సిబ్బంది గైర్హాజరు అయితే శాఖాపరమైన చర్యలు తప్పవని ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు.

## చెరువులో దూకి వివాహిత ఆత్మహత్య

**సంగారెడ్డి, మే 11, ప్రభాతవార్త:** భర్త తనపై అనుమానం పడ్డాడన్న అనుమానంతో ఓవివాహిత బండారి అనసూయ (30)ఆత్మహత్య చేసుకున్న సంఘటన పోచారం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బండారి లింగం బుధవారం వ్యవసాయ పొలానికి వెళ్లి ఇంటికి తిరిగిరాగా ఇంట్లో నుంచి గుర్తు తెలియని వ్యక్తి బయటకు వెళ్లడంతో భర్త భార్యను నిలదీస్తూ భార్య సెల్ ఫోన్‌ను పరిశీలించగా ఒక నంబరు నుంచి ఇన్‌కమింగ్, మిస్డ్‌కాలులు గుర్తించి ఎవరి నంబర్ అని భార్యను నిలదీసినా భార్య సరైన సమాదానం చెప్పకుండా దాటవేసిందన్నారు. భర్త తనపై అనుమానం పడుతున్నట్లు అనుమానంతో గురువారం తన పిల్లలను తీసుకుని గ్రామ శివారులోని ఒజీరా నదికి పోయి పిల్లలను చెరువు గట్టుపై ఉంచి మంజీరాలో దూకి ఆత్మహత్య చేసుకుందన్నారు. మృతురాలి పిల్లలు ఇంటికి చేరుకుని విషయాన్ని తండ్రికి తెలుపడంతో కుటుంబ సభ్యులు చెరువు వద్దకువెళ్లి పరిస్థితిని పోలీసులకు సమాచారం ఇచ్చారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## రైతుల ఆత్మ బంధువు సిఎం కెసిఆర్

**వర్గల్, మే 11 (ప్రభాతవార్త):** రైతులను ఆర్థికంగా తీర్చిదిద్దుతున్న సిఎం కెసిఆర్ రైతుల పాలిట ఆత్మబంధువుగా నిలిచినట్లు వర్గల్ మండల రైతుబంధు సమన్వయ సమితి చైర్మన్ పాశం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుబంధుకు ఐదేళ్ళు పూర్తవుతున్న సందర్భంగా గురువారం విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని గత ప్రభుత్వాలు నిర్వీర్యం చేయగా అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా అమలుచేసిన రైతుబంధు, రైతుబీమా పథకాలను ఐక్యరాజ్య సమితి గుర్తించడం గొప్ప విషయమని గుర్తు చేశారు.



నిరుద్యోగ మార్చ్ ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండిసంజయ్

## సంగారెడ్డి నిరుద్యోగ మార్చ్‌కు తరలివచ్చిన జనం

**సంగారెడ్డి బ్యూరో మే 11,ప్రభాతవార్త:**

బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన ఉమ్మడి మెదక్‌జిల్లా నిరుద్యోగ మార్చ్ ర్యాలీ గురువారం సంగారెడ్డిలో నిర్వహించారు.సంగారెడ్డిలోని ఐబి నుండి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు సాగిన నిరుద్యోగ మార్చ్‌ర్యాలీకి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఐబి నుండి చేపట్టిన ర్యాలీలో సంగారెడ్డి,మెదక్, సిద్దిపేట జిల్లాలకు చెందిన నాయకులు,కార్యాకర్తలు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పోతిరెడ్డిపల్లి వరకు చేపట్టిన ర్యాలీ కంటే ముందు ఐబి వద్ద నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర,జిల్లా బిజెపి నాయకులతో పాటు,బిజెపి రాష్ట్రనాయకురాలు, మాజీ ఎంపి విజయశాంతిలు ప్రసంగించారు. మాజీ ఎంపి విజయశాంతి మా ట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పనితీరుపై, సిఎం కెసిఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టిఎస్‌పిఎస్‌సిని వ్యాపారంగా కేంద్రంగా మార్చుకున్నారని దుయ్యబట్టారు. సంపాదనే ధ్యేయంగా పెట్టుకున్నారని అరోపించారు. కెసిఆర్‌కు ఇన్‌కమింగ్ తీసుకోవడమే తప్ప, ఔట్‌గోయింగ్ ఇవ్వడం తెలియదని అన్నారు. కెసిఆర్ యూస్‌లెస్ అని, ప్రభుత్వం హోప్‌లేస్ అని ఆరోపించారు. నూతన సచివాలయం నిర్మాణంలో పన్నెండు వందల కోట్లు దుర్వినియోగం అయ్యాయని అన్నారు. నాలుగు వందల కోట్లకు వేసిన అంచనా, పదహారువందల కోట్లకు ఏలా మారిందని ప్రశ్నించారు. టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాలకు రాష్ట్రప్రభుత్వం బాధ్యత వహించాలని, నిరుద్యోగులకు లక్షరుపాయాల పరిహారం ఇవ్వాలని విజయశాంతి డిమాండ్ చేశారు. సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ జగ్గారెడ్డి, కెసిఆ ర్కు, బిఆర్ఎస్ పార్టీకి ఎజెంట్‌ని ఆరోపించారు.దుబ్బాక ఎమ్మెల్యే రఘునందర్‌రావు మాట్లాడుతూ జిల్లాలో జాతీయా,అంతర్జాతీయ పరిశ్రమలు ఉన్నా స్థానికులకు ఉద్యోగాలులేవని అన్నారు. సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జి రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే,బాబుమోహన్, మాజీ జడ్పీ చైర్మెన్ బాలయ్య, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు భానుప్రకాష్,నాయకులు కొండాపురం జగన్,రవిశంకర్, మంద పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదలలో సీఎం కప్ క్రికెట్ టోర్నీ ఏర్పాట్లు పరిశీలన



స్థల పరిశీలన చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**గుమ్మడిదల, మే 11, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలంలో ఈనెల 15, 16, 17 తేదీలలో సీఎం కప్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. గురువారం స్థానిక తెలంగాణ క్రీడా మైదానంలో టోర్నమెంట్ నిర్వహణ ఏర్పాట్లను జడ్పీటిసి కుమార్‌గౌడ్, సర్పంచ్ నరసింహారెడ్డి, తహశీల్దార్ సుజాత, ఎంపిడిఓ చంద్రశేఖర్ కలిసి ఆట స్థలాన్ని పరిశీలించారు. ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో క్రీడాకారులు టీమ్‌గా ఏర్పడితే ఒక టీమ్‌గా, స్వయాన పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

## మన ఊరు మన బడి పనులను త్వరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే అధికారులకు, సర్పంచ్‌లకు సూచన



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు

**నర్సాపూర్, మే 11.ప్రభాతవార్త:** మన ఊరు మనబడి క్రింద మంజూరైన పనులను త్వరితగతి పూర్తి చేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అధికారులకు, సర్పంచ్‌లకు సూచించారు. గురువారం నర్సాపూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో నర్సాపూర్, చిలిపిచెడ్ మండలాలకు చెందిన అధికారులతో, సర్పంచ్‌లతో మన ఊరు మనబడి పనులపై సమీక్షా పనమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూఅధిఆకారులు, సర్పంచ్‌లు కలిసి కట్టుగా ఉండి పనులను పూర్తి చేయాలన్నారు. బిల్లుల కోసం సర్పంచ్‌లు అధైర్య పడవద్దని ముఖ్యమంత్రి కకెసిఆర్ తో మాట్లాడి బిల్లులు త్వరగా వచ్చేవిదంగా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ శైలేష్‌కుమార్, ఆర్‌డిఎపిడి శ్రీనివాస్, డిపిఓ సాయిబాబా, డిఈఓ రాధాకృష్ణ, ఎంపిడిఓ మార్టిన్ లూథర్, ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, జడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆయా మండలాల అధికారులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ ఆలయ నిర్మాణానికి రూ.51 వేల విరాళం

**నర్సాపూర్, మే 11.ప్రభాతవార్త:**

రెడ్డిపల్లి గ్రామంలో పద్మశాలీ సంఘం అధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శివభక్త మార్కండేయ స్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఏర్ల శేఖయ్య ముదిరాజ్ 51 వేల విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీకి అందజేయడం జరిగింది. ఈసందర్బంగా ఆలయ నిర్మాణానికి బారీగా విరాళం అందించిన దాత ఏర్ల శేఖయ్య ముదిరాజ్ ను ఆలయ కమిటీ సభ్యులు శాలూవాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసీ సభ్యులు ఆంజ నేయులుగౌడ్, సోమని భూమాగౌడ్, బొందిలి వెంకటేష్, బొందిలి నాగరాజు, రాయిని నరేశ్ లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులు మానుకోండి..న్యాయం చేయండి

### టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు

**సంగారెడ్డి టౌన్, మే 11, ప్రభాతవార్త:** గత 14 రోజులుగా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులపై ప్రభుత్వం చేస్తున్న బెదిరింపులు మానుకుని తక్షణమే వారికి న్యాయం చేయాలని తెలంగాణ సోషల్ ఫోరం (టిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు లంటు చంద్రశేఖర్, కార్యదర్శి ఎల్ వేణుగోపాల్, ఎంఎ ఖాజాలు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె శిబిరానికి టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చేరుకుని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 రోజులుగా సమ్మె చేస్తున్న వారి సమస్యలు పరిష్క రించకుండా బెదిరించడం ఏమిటని వారు ప్రశ్నించారు. భారత రాజ్యాంగం ప్రకారం తమ హక్కులను పరిష్కరించాలని, న్యాయమైన హక్కులు ఇవ్వాలని పేస్కేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, విధి నిర్వాహణలో మరణించిన వారి కు టుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని, భీమా సౌకర్యం కల్పించాలని, సీనియర్ పంచాయితీ కార్యదర్శులతో పాటు సమానమైన హక్కులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యదర్శులకు న్యాయం జరిగే వరకు వారి సమ్మెకు సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. కార్యక్రమంలో న్యాయవాది ఎంపి నిజామొద్దీన్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉదయ్ ఫౌండేషన్ సహకారంతో కుట్టు మిషన్ పంపిణీ



కుట్టు మిషన్ అందచేస్తున్న విగ్రాం శ్రీనివాస్‌గౌడ్

**కంగ్టి, మే 11, ప్రభాతవార్త:** మండలంలోని గుంత చాప్ట గ్రామానికి చెందిన అరుణకు ఉదయ్ ఫైండేషన్ సహకారంతో గురువారం పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్, మాజీ కేంద్ర ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ కుట్టు మిషన్ అందచేశారు. అరుణ భర్త సుభాష్ రెండు సంవత్సరాల క్రితం మృతి చెందటంతో కుటుంబ పోషణ భారం కావడంతో ఉదయ్ ఫౌండేషన్ వారు సహకారం అందచేసేందుకు ముందుకు రాగా శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా అరుణకు కట్టుమిషన్ అందచేశారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పొట్టి ప్రవీణ్ శంకర్‌గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా కో-ఆర్డినేటర్ మంగలి నరేందర్, కృష్ణ గౌడ్, పండరి గౌడ్, పవన్, మహేష్, జలీల్, బీరుగొండ, సంజీవ్‌రావు, గంగారాం జైపాల్‌రెడ్డి, కాలే రాజు, అశోక్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెళ్లికి పుస్తెమెట్టెల పంపిణీ

**కంగ్టి, మే 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గజులపాడ్ గ్రామానికి చెందిన లక్ష్మి తనయ సోని వివాహానికి పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్, మాజీ కేంద్ర ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్ విగ్రం శ్రీనివాస్‌గౌడ్ గురువారం పెస్తె మెట్టులు అందచేశారు. లక్ష్మి భర్త మాదుగొండ మృతి చెందటంతో కూతరు వివాహానికి అవస్థలు పడుతున్నట్లు తెలుసుకున్న ఉదయ్ ఫౌండేషన్ బాధ్యులు పుస్తె మెట్టెల పంపిణికి ముందుకు వచ్చారు.

## గ్రామాలను సందర్శించిన ఎంపిడిఓ



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపిడిఓ వెంకటరెడ్డి

**న్యాల్‌కల్, మే 11, ప్రభాతవార్త:** మండలంలోని మామిడ్గి, గణేష్‌పూర్, హుసెల్లి, శంశల్లాపూర్, వడ్డి, గుంజోటి, రాంతీర్థం న్యాల్‌కల్, ముంగి, రుక్మాపూర్ గ్రామాలను గురువారం ఎంపిడిఓ వెంకటరెడ్డి సం దర్శించారు. ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. గ్రామంలో నిర్వహిస్తున్న నర్సరీలు ప్రత్యేకంగా పరిశీలించి నిర్వాహకులకు తగు జాగ్రత్తలు సూచించారు. మామిడ్గి గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి శిబిరానికి వచ్చే ప్రజల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలపై ఆరా తీశారు. ఎంపిడిఓ వెఉంట పంచాయితీ కార్యదర్శి నాగభూషణం ఉన్నారు.

## కొనసాగుతున్న కార్యదర్శుల సమ్మె



పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మద్దతు పలుకుతున్న ఎంపిపి

**జహీరాబాద్, మే 11, ప్రభాతవార్త:** తమ న్యాయమైన డిమాండ్ల కోసం గత 14 రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి గురువారం మద్దతు ప్రకటించారు. కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం వెంటనే తీర్చాలని గిరిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఝరాసంగం జడ్పీటిసి సభ్యులు వినీల నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, జూనియర్ పంచాయితీ కార్యదర్శుల జిల్లా ప్రధాన కార్యదర్శి నిషా, జిల్లా ఉపాధ్యక్షులు ఆదిత్య, మండల అధ్యక్షులు బీరప్ప, నవీన్, సంపత్, మక్సూద్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మార్చ్‌కు తరలుతున్న బిజెపి శ్రేణులు



సంగారెడ్డిలో నిరుద్యోగ మార్చ్‌కు తరలుతున్న బిజెపి శ్రేణుల దృశ్యం

**జహీరాబాద్, మే 11, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో గురువారం నిర్వహించిన నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి భారతీయ జనతా పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. డప్పు సప్పుళ్ల మధ్య టపాసులు కాలుస్తూ బిజెపికి అనుకూలంగా నినాదాలు చేస్తూ నాయకులు ఉషారుగా తరలివెళ్లారు. కార్యక్రమానికి తరలివెళ్లిన వారిలో బిజెపి రాష్ట్ర నాయకులు రామచందర్ రాజనర్సింహా, చింతలగట్టు సుధీర్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, నౌబాద్ జగన్, జనార్ధన్‌రెడ్డి, అశోక్‌బెల్కేరి, మల్లికార్జున్‌పాటిల్ ఉన్నారు.

### జంపిన్ హైట్స్‌తో లాయల్టీ క్లబ్‌లో సభ్యత్వం

వాణిజ్య బంగికి ప్రసిద్ది చెందిన ఎక్స్‌ట్రీమ్ అడ్వెంచర్ ఆపరేటర్ జంప్ ఇన్ హైట్స్ గాట్‌గట్స్ లాయల్టీ క్లబ్‌లో ప్రత్యేక సభ్యత్వాన్ని ప్రారంభించింది. బంగీ జంప్ చేసిన అత్యంత ధైరవంతులైన వ్యక్తుల కోసం ఇది. రిషికేశ్ మరియు గోవా రెండవ ప్రదేశంలో బంగీ జంపింగ్ చేసిన తర్వాత (మొదటి రిషికేష్ లేదా గోవాకావచ్చు) సాహసి కుడు ప్రత్యేక లాయల్టీ మెంబర్షిప్ ప్రయోజనాలను పొందవచ్చు. జంపర్లు మొదటి స్థానంలో దూకినట్లు రుజువులు ఉంటే విఐపి గాట్స్ గట్స్ లాయల్టీ క్లబ్‌కు అర్హత పొందుతారు.